MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 23-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి.

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు చొరవ చూపించాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం సుబ్బయ్య తాళ్లూరి వేణు తో కలిసి జిల్లా కమిటీ ప్రతినిధి బృందం వారికి విజ్ఞప్తి చేసింది. నూతనంగా ఎందుకు కాపాడిన జిల్లా కమిటీ ను పరిచయం చేసి అనంతరం పెన్షనర్ల సమస్య తీవ్రతను వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి రాయల వెంకటనారాయణ ఉపాధ్యక్షులు సాదినేని పూర్ణచంద్రరావు ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్ రావు. సహాయ కార్యదర్శి కాజా మొయినుద్దీన్. రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణారెడ్డి. సాంబశివరావు తదితర జిల్లా ప్రతినిధి బృందం వారిని కలిసిన వారిలో ఉన్నారు.



# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా
- గ్రూపులకు బ్యాంకుల ద్వారా లక్షల్లో వడ్డీ లేని రుణాలు
- మెదక్ జిల్లా లో మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు
- పండగ వాతావరణం లో ఘనంగా చీరలు పంపిణీ కార్యక్రమం
- ఒక్క గుడిసెలేని గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు
- మెదక్ ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



8లో



# మహిళల ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు

- కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యం
- గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీరుస్తూనే మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాం
- సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చినప్పుడు ధనిక రాష్ట్రం, లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని లూటీ చేసి దోచుకున్నారు కేసీఆర్ కుటుంబం
- ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు, నవంబర్ 22(క్రైమ్ మిర్రర్):** మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని,కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు..గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీరుస్తూనే మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నామని లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుంది అందుకే ఇప్పుడు ఈ పరిస్థితి దాపురించిందన్నారు.

2లో

## మద్యం నియంత్రణ పై మహిళల హర్షం

2014 నుండి బెల్ట్ షాపులు గ్రామాలలో విచ్చలవిడిగా తయారయ్యాయని దానికి కారణం కేసీఆర్ అని అన్నారు... మద్యపాన నిషేధానికి నిన్ను వ్యతిరేకం కాదని, కానీ పొద్దంతా మద్యం తాగే విధానానికి వ్యతిరేకం అని మరోసారి స్పష్టం చేశారు.. ఉదయం నుండి సాయంత్రం వరకు పొద్దంతా పనిచేసుకొని సాయంత్రం పూట కొద్దిగా తాగాలే కానీ విచ్చలవిడిగా తాగొద్దని సూచించారు... ఇంటి యజమాని ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని, కుటుంబం ఆరోగ్యం ఉన్నప్పుడే చదువు విషయంలో ఉద్యోగ విషయంలో వ్యాపారం విషయంలో రాణిస్తారని అన్నారు...

# మహిళల ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు






(మొదటి పేజీ తరువాయి)

మహిళలకు ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ హరీష్ రావు అంటున్నారని, మాట తప్పడానికి కారణం ఎవరు ఈ రాష్ట్రం అప్పుల పాలవడానికి కారణం ఎవరు మొదట మీరు చెప్పండని ప్రశ్నించారు..రిటైర్మెంట్ అయిన ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన బకాయిలు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మీరు అధికారం లో ఉన్నప్పుడు చేసిన పాపాలకు ఈరోజు మేము అనుభవిస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర మొత్తం మీద చిన్నచిన్న కాంట్రాక్టర్లు ఇవ్వాల్సిన బిల్లుల అప్పులు 40 వేల కోట్లని, వీళ్ళు చేసిన అప్పులకు ప్రస్తుతం కాంట్రాక్టర్లకు బిల్లులు రాలేని పరిస్థితి నెలకొందన్నారు..కెసిఆర్ టీఆర్ఎస్ వాళ్ళు చేసిన లూటీ, మోసాలు, అవినీతి అధికార దుర్వినియోగం వల్ల ఈరోజు మనం బాధపడుతున్నప్పటికీ మహిళలు ఎవరు అధైర్య పడవద్దన్నారు.. రాబోయే రోజుల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని గతంలో ఉన్న ప్రభుత్వమ్ వంద రూపాయల చీరలు ఇచ్చిందని ఇప్పుడు మహిళలు ఆత్మగౌరవంతో తలెత్తుకుని సంతోషంగా ఉండాలని ఎనిమిది వందల రూపాయల విలువ గల చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్యం నియంత్రణపై మహిళలు చప్పట్లతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు... ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుమ్మం శ్రీనివాస్ రెడ్డి ,ఆర్డీవో శ్రీదేవి, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి , ఇంచార్జ్ ఎమ్మార్వో నరేష్ , మహిళా సంఘాల గ్రూపు లీడర్లు పాల్గొన్నారు.

# శంకర్ పల్లిలో ఎన్.సి.సి. మౌన మరణం- విద్యార్థుల భవిష్యత్తు ఎవరి భరోసా?

- దేశభక్తి పాఠం నేర్పే సంస్థ మోడల్ స్కూల్‌లో ఎందుకు మూతపడింది?
- ప్రమాదంలో అనుమతులుఅధికారుల నిర్లక్ష్యంపై సేవా ఫౌండేషన్ ఫైర్
- 78 వేల కేడెట్లు దేశ సేవలో శంకర్ పల్లి విద్యార్థులకు మాత్రం అవకాశమే లేదు
- ఎన్.సి.సి. కాపాడండినరేష్ కుమార్ లేఖతో లేవెత్తిన ప్రశ్నలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లిలోని టి.ఎస్. మోడల్ స్కూల్‌లో దేశభక్తి, క్రమశిక్షణ మరియు మానవతా విలువలకు ప్రతీకగా నిలిచిన ఎన్.సి.సి. కార్యక్రమం నడపబడటం లేదు. ఈ విషయంపై శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల శంకర్ పల్లికి వచ్చిన ఎన్.సి.సి. అనుమతులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. భారత సాయుధ దళాల యువజన విభాగమైన ఎన్.సి.సి. కు దేశవ్యాప్తంగా విశేష ప్రాధాన్యం ఉంది. న్యూ ఢిల్లీలో ప్రధాన కార్యాలయంతో 1948లో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు శిక్షణనందిస్తోంది. యువతలో క్రమశిక్షణ, దేశభక్తి, సేవా భావాలను పెంపొందించడం ఎన్.సి.సి. ప్రధాన లక్ష్యం. ఇటీవల జరిగిన సింధూర్ ఆపరేషన్‌లోనే 78 వేల ఎన్.సి.సి. కేడెట్లు పాల్గొని తమ సేవలు అందించారు. ఇంతటి ప్రాధాన్యం గల కార్యక్రమం శంకర్ పల్లి టి.ఎస్. మోడల్ స్కూల్‌లో నిర్వహించకపోవడం విచారకరమని నరేష్ కుమార్ అభిప్రాయపడ్డారు. విద్యార్థుల శారీరక దృఢత్వం, ఆరోగ్యం, మానసిక వికాసానికి దోహదపడే ఎన్.సి.సి.ను ఉపాధ్యాయులు, అధికారులు ఎందుకు ప్రోత్సహించడం లేదో ప్రభుత్వం సమగ్రంగా విచారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వెంటనే విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఈ అంశంపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ లేఖ సమర్పణలో సేవా ఫౌండేషన్‌కు చెందిన అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్‌తో పాటు ప్రెసిడెంట్ ఫౌండర్ ఆర్. సతీష్ (నరేష్ కుమార్), వైస్ ప్రెసిడెంట్ సి. జైరాం రెడ్డి, వేంద్ర చారి, ట్రెజరర్ ఎ. నర్సింహా గౌడ్, జాయింట్ సెక్రెటరి పర్వేద రవి, బ్లాక్ బెల్ట్ సిక్స్ డౌన్ ఇండియా బుక్ ఆఫ్ ద రికార్డ్ ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత ,రవీందర్ యాదవ్ ,సభ్యులు ఎం. నాగమణి, ఆర్. బాలకృష్ణ పాల్గొన్నారు.





# ఆటో బోల్తా వ్యక్తి మృతి

- భర్త మరణం పై భార్య అనుమానం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** పెద్దకాపర్తి గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన ఉన్న కాలువలో ఆటో బోల్తా పడి అంతటి సీనయ్య(39) మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం చిట్యాల మండలం పేరేపల్లి గ్రామానికి చెందిన మృతుడు ఆటో నడుపుకుంటూ జీవిస్తున్నాడు బ్రతుకుతెరువు కోసము ఐదు రోజుల నుండి తన అత్తగారు గ్రామము చండూరు మండలం బంగారుగడ్డ గ్రామానికి వెళ్లి అక్కడ అద్దెకు ఇంట్లో ఉంటూ ఆటో నడుపుకుంటూ భార్యా పిల్లలతో కొనసాగిస్తున్నారు. శుక్రవారం నాడు మృతుడు తన భార్యతో మునుగోడుకు ఆటో కిరాయికి వెళ్ళి వస్తానని చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్ళినాడు రాత్రి వరకు ఇంటికి రాలేదు అని ఫోన్ చేసిన ఎలాంటి సమాధానం రాకపోయేసరికి తన తోటి కోడలైన విజయకు ఫోన్ చేసి అడగగా మృతుడు ఫోన్ చేయలేదని చెప్పారు శనివారం నాడు చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులో కాలువలో ఆటో తో సహా మృతుడు పడి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతిడి బంధువులకు విషయం చేరవేశారు మృతుడి అన్న అంతటి నరసింహ మృతుడి భార్యకు సమాచారం ఇవ్వడం జరిగింది మృతుని భార్య రజిత తన భర్త మరణం పై అనుమానాలు ఉన్నాయని పోలీసులకు ఫిర్యాదు చేయడం తో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు.

# వీరయ్య కు ఆర్థిక సహాయం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** వెలిమినేడు గ్రామ సిపిఎం సీనియర్ సభ్యులు , ఇటీవల మృతి చెందిన కా, గుంటోజు వీరయ్య కుటుంబ సభ్యులకు ఆ పార్టీ గ్రామ శాఖ సభ్యులు శనివారం నాడు ఆర్థిక సహాయం అందజేశారు.తమవంతు సహకారంగా సిపిఎం సభ్యులు వసూలు చేసిన రూ,16000/- లను పార్టీ సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి చేతుల మీదుగా వీరయ్య కుటుంబ సభ్యులు గుంటోజు భారతమ్మ, సిద్ధప్ప లకు అందజేశారు.ఆర్థిక సహాయం చేసిన పార్టీ సభ్యులను చంద్రారెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నెలికంటి నర్సింహా, పంది నరేష్, నాతి వెంకట్రామయ్య,సుర్కంటి మోహన్ రెడ్డి,ఆడపు రమేష్,దేశబోయిన లింగస్వామి,అరూరి శంభయ్య,దేశబోయిన నర్సింహా, మామిడి రాములు నాతి కిరణ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# పబ్బు రాజు గౌడ్ ఉన్నత పదవులు అధిరోహించాలి

**చౌటుప్పల్, నవంబర్ 22, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్ అరుణ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శ్రీ సీత రామాచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, పాలకవర్గం కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం,వర్కల వెన్నెల-రవి గౌడ్,తూర్పటి నర్సింహా లు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, అన్నదాతలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజుగౌడ్-అరుణ పుణ్య దంపతుల పేరు మీద అన్న ప్రసాద వితరణ అయ్యప్ప మాలాధారణ వేసుకున్న భక్తులకు చేయడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్ రాజకీయంగా ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, మొగుదాలరమేష్ గౌడ్, మాజీ



వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్, రాచకొండ భార్గవ్, ఉడుగు శ్రీనువాస్ గౌడ్, బోడిగే బాలకృష్ణగౌడ్, కంచరకుంట్ల రాంరెడ్డి, సుర్వి మహేష్ గౌడ్, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కంచరకుంట్ల వెంకటరెడ్డి, సుక్క సుదర్శన్, ఉస్కాగుల నాగరాజు గౌడ్, కుంటల శశికాంత్,పాశం కృష్ణ, బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి, పెంబర్ల గణేష్, పస్తం గంగారాములు,చెరుకు లింగస్వామి, బుర్ర శివ గౌడ్, ముదిగొండ మహేష్, దేప శ్యామ్ సుందర్, తొర్పునూరి లింగస్వామి, పబ్బత్ వెంకటేష్, బక్క సాయి తదితరులు పాల్గొన్నారు.



## పవనగిరి పేస్ 3 లో నూతన సి.సి రోడ్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ నవంబర్ 22బి (క్రైమ్ మిర్రర్):** మనసురాబాద్ డివిజన్ పరిధిలోని పవనగిరి కాలనీ పేస్ 3, లో నూతన సీ.సీ రోడ్డును ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే నా లక్ష్యం అని, నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకటరెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర యాదగిరి నేత, కేకేఎల్ గౌడ్, ఆనంద్ యాదవ్, అనిల్ కుమార్, చంద్రారెడ్డి, బాలరాజు గౌడ్, సురేష్ మరియు పవనగిరి కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఉద్యమ నేత చింతల భూపాల్ రెడ్డి చిరస్మరణీయుడు

- ఉద్యమ నేత చింతల భూపాల్ రెడ్డికి ఘనంగా శ్రద్ధాంజలి
- సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్

**చౌటుప్పల్,నవంబర్ 22, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ ప్రాంతంలో మార్క్సిస్టు పార్టీ నిర్మాత కందాల రంగారెడ్డి ఉద్యమ వారసుడు చౌటుప్పల ఉద్యమ నేత భూపాల్ రెడ్డికి సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ గోశిక కరుణాకర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోశిక కరుణాకర్ మాట్లాడుతూ... యువజన సంఘం నాయకుడిగా,ఉమ్మడి జిల్లా రైతు సంఘం నేతగా, చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా, ఎంపీటీసీగా ,ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీతగా చౌటుప్పల్ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేసి ఈ ప్రాంతంలో చిరస్థాయి నాయకుడిగా నిలిచిన చింతల భూపాల్ రెడ్డి ప్రజల గుండెలో చిరస్మణీయంగా ఉంటాడని అన్నారు. చౌటుప్పల్ సర్పంచ్ గా ఉన్న కాలంలో పార్టీలకు అతీతంగా చౌటుప్పల్ పట్టణ ప్రజలకు ఏ ఆపద వచ్చిన పరిష్కరించడానికి భూపాల్ రెడ్డి దిక్కుగా నిలిచేవాడన్నారు. అనేక ఉద్యమాల్లో ముందుండి నడిపించిన నాయకుడు చింతల భూపాల్ రెడ్డి అని అన్నారు. భౌతికంగా దూరమైన వారి సేవలు, పోరాట స్ఫూర్తి , వేసిన ఉద్యమ బాటలు స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ




సాధన కోసం పని చేస్తామని అన్నారు ..ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, అవ్వారి రామేశ్వరి, సీనియర్ నాయకులు బండారు నరసింహ ,బత్తుల దాసు, గోపగోని లక్ష్మణ్, దండా అరుణ్ కుమార్, ఉస్కాగుల శ్రీను, పర్ని ధర్మారెడ్డి, బొడ్డు అంజిరెడ్డి ,కంద గట్ల ఆనంద్, తూర్పునూరి మల్లేశం, చికూరు ఈ దయ, సిల్వర్ జంగయ్య ,మోగుదాల రాములు ,కృష్ణ ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేవలకు గుర్తింపు....

- వృద్ధాశ్రమ నిర్వాహకులు వెంకటయ్య ను సత్కరించిన అడిషనల్ కలెక్టర్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వృద్ధులకు ఉత్తమ సేవలందిస్తున్న వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్యను జిల్లా అడిషనల్ కలెక్టర్ అమరేందర్, డి డబ్ల్యు లో రాజేశ్వరి లు సత్కరించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో శనివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డీడబ్ల్యువో రాజేశ్వరి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో గత 16 సంవత్సరాలుగా వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తూ వృద్ధులకు అన్ని విధాలుగా తోడుగా ఉంటూ, సేవలందిస్తున్న నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య ను అడిషనల్ కలెక్టర్ అమరేందర్, బి డబ్ల్యు వో రాజేశ్వరి లు అభినందిస్తూ శాలువా, మెమొంటో తో సత్కరించారు. వృద్ధులకు సేవ చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లాలోని పలువురు సీనియర్ సిటిజన్స్ నాయకులు, అధికారులు, బిజినపల్లి వృద్ధాశ్రమ నిర్వాహకురాలు రాణి కుమారి, పలువురు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



# వైష్ణవి టెక్నో పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- సామాజిక సేవా కార్యక్రమాలలో లైయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుంది
- లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు

**కుత్బుల్లాపూర్, నవంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** జగద్గిరిగుట్టలోని వైష్ణవి టెక్నో పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్, మల్లారెడ్డి ఆసుపత్రి లు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు, జోనల్ సభ్యులు లయన్ పాషాలు ముఖ్యఅతిథిలు గా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. జనరల్, గుండె, కంటి, దంత, మహిళ తదితర విభాగాలలో వైద్య పరీక్షలు చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు వివిధ పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో లైయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. వైష్ణవి పాఠశాల




యాజమాన్యం ముందుకు వచ్చి వైద్య శిబిరాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు, పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత, ఆస్పత్రుల వద్ద నిరంతరాయంగా టిఫిన్ ఏర్పాటు లాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి పాఠశాల చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్, డైరెక్టర్ జి. బాలరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సాయిబాబా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పురోభివృద్ధిపై సమీక్షా సమావేశం

మున్సిపల్ కమిషనర్ జి .వెంకట్ రామ్ రెడ్డి



**చౌటుప్పల్. నవంబర్ 22. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్ రామ్ రెడ్డి మున్సిపల్ కార్యాలయం నందు శనివారం వివిధ కార్యక్రమాలపై రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇల్లు పథకం, ఇంటి పన్నుల వసూలు, ట్రేడ్ లైసెన్స్ వసూళ్లు, ప్రగతి పనుల నివేదికలను వార్డుల వారిగా ఆయా వార్డు అధికారులతో, బిల్ కలెక్టర్ లతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాక్షేత్రంలో ఎదురయ్యే సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించాలని, ప్రతి ఒక్క ఉద్యోగి పూర్తిస్థాయిలో పనిచేసి చౌటుప్పల పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య, ఆర్ఓ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# పాలమూరు కార్మికులకు అండగా ఉండాలి

సంఘం సభ్యులు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి

పట్నంలో పాలమూరు బిడ్డలు పోస్టర్ ను విడుదల చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**కూకట్ పల్లి, నవంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** పాలమూరు వలస కార్మికులకు, ఉద్యోగులకు పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం అండగా ఉండి ఆదుకోవాలని ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన సభ్యత్వ నమోదు పోస్టర్, వాహన స్టిక్కర్ లను ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పట్నంలో నివాసం ఉంటున్న పాలమూరు బిడ్డలు, కార్మికులు, ఉద్యోగులకు అండగా ఉండాలని అన్నారు. పాలమూరు కార్మికులకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు, సంక్షేమ ఫలాలు అందేలా సంఘం సభ్యులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.ఏ. కరీమ్, ప్రధాన కార్యదర్శి గోపాస్ రవీందర్, వ్యవస్థాపక సభ్యులు బండి బంగారయ్య(శ్రీను), శ్రీరాములు, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# ధర్మారెడ్డి కాలువ పనులను ఎప్పుడూ ప్రారంభిస్తారో ప్రకటించాలి

రైతులు అయోమయానికి గురికాకుండా గ్రామసభలు నిర్వహించాలి

సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ధర్మారెడ్డి పల్లి కాలువ మరమత్తు పనులను చేపడతామని గత 25 రోజుల క్రితం కాలువలోకి నీళ్లు రాకుండా అడ్డుకట్ట వేసిన అధికారులు నేటికీ పనులు ప్రారంభించకపోవడం ఎందుకు అధికారులు వెంటనే ప్రకటన చేయాలని కాల్వ పనులు ప్రారంభం చేస్తారా లేక నీటిని వదులుతారా రైతులు అయోమయానికి గురికాకుండా గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ అధికారుల నుండి స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం సంగెం గ్రామ శివారులో ధర్మారెడ్డిపల్లి కాలువ కత్వ వద్ద అడ్డంగా వేసిన కట్టను సిపిఎం నాయకులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని కాలువలోకి నీళ్లు రాకుండా అడ్డుకట్ట వేసి 25 రోజులు గడుస్తున్న నేటికీ పనులను ప్రారంభించకపోవడం వల్ల కాలువలో నీరు వస్తుందని భావనతో రైతులు నార్లు పోసుకుంటున్నారని కొంతమంది రైతులు నీరు రాదని పేరుతో లక్షలు వెచ్చించి బోర్లు వేస్తున్నారని ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి దీనిపై స్పష్టమైన ప్రకటన చేసి రైతులను అయోమయానికి గురికాకుండా వెంటనే ధర్మారెడ్డిపల్లి కాలువ పరిధిలో ఉన్న గ్రామాల గ్రామసభలు



నిర్వహించి స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. ఒకవేళ కాల్వ పనులు ప్రారంభం చేస్తే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునేందుకు వీలుగా రైతులను సంసిద్ధం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, భీమనబోయిన జంగయ్య, గూడూరు బుచ్చిరెడ్డి, అంగిటి దేవేందర్ రెడ్డి, వేముల నాగరాజు, రైతులు చింతకుల నాగరాజు, కొలను రామిరెడ్డి, కాసుల లక్ష్మయ్య, గంగాపురం లింగస్వామి, జక్కుల వెంకటేశం, సుర్కంటి రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 29 కార్మిక చట్టాల్ని రద్దు చేసిన మోడీ సర్కార్

కార్పొరేట్లకు ఊడిగం చేసేలా 4 లేబర్ కోడ్స్ నోటిఫికేషన్ నీ వెంటనే సంహరించుకోవాలి... సీఐటీయూ

**బాలానగర్, నవంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పారిశ్రామిక ప్రాంతం లోని బాలానగర్ చౌరస్తా లో 4 లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ 4కోడ్ ల పత్రాలను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతు దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు, ఆందోళనలు, పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిసి పోయాయి. ఐదేండ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహజ్వాలలకు భయపడుతూ వెనకడుగు వేస్తూ వచ్చింది. బీహార్‌లో ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజారిటీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమైంది. దానిలో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెస్తూ శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తక్షణం ఈ కోడ్‌లు అమల్లోకి వస్తాయని ప్రకటించింది. వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రతా కోడ్ (2020), వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ (2020)లు ఇక అమల్లోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. న్యూఢిల్లీలో "2020లో పార్లమెంట్ ఆమోదించిన కార్మిక చట్టాలకు చెందిన నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తీసుకొచ్చాం. స్వాతంత్ర్యానంతరం చేపట్టిన సమగ్ర




కార్మిక, ప్రగతిశీల కార్మిక సంస్కరణల్లో ఇది ఒకటి. ఈ కోడ్‌లు మన కార్మికులకు మరింత సాధికారత కల్పిస్తూ, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సులభతరం చేస్తూ, ప్రగతి బాటన నడుస్తాయి"అంటూ ప్రధాని నరేంద్ర మోడీ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవియా కూడా ఈ కోడ్‌లను సమర్థిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ కోడ్‌ల లక్ష్యం 2047 నాటికి భారత దేశాన్ని సంపన్న దేశంగా ఆవిర్భవింప చేయడమేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు అనేక ప్రయోజనాలు లభిస్తాయనీ రాసుకొచ్చారు. ఈ నిర్ణయాన్ని జాతీయ కార్మిక సంఘాలు, కార్మికరంగ నిపుణులు, ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం, ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మికులు సమ్మె హక్కుతోపాటు అనేక ప్రయోజనాలను కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మల్లేష్, శ్రీనివాస్, వినోద్, లక్ష్మి, వనిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ పరిశ్రామ ఆర్వో నీటి శుద్ధి కేంద్రాలను పునః ప్రారంభించాలి

మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాం రెడ్డి

**చౌటుప్పల్. నవంబర్ 22. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ, మండల పరిధిలోని గ్రామాలలో ప్రజల మంచినీటి వసతికై దివిస్ యాజమాన్యం వారిచే ఏర్పాటు చేయబడిన ఆర్వో నీటి శుద్ధి కేంద్రాల పునఃప్రారంభించుటకై, చేయవలసిన మరమ్మత్తులను శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని, గ్రామాలలోని ఆర్ ఓ ప్లాంట్ నీటి శుద్ధి కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో



మొత్తం 18 వాటర్ ప్లాంట్లకు గాను 8 వాటర్ ప్లాంట్లు పూర్తిస్థాయిలో పనిచేయటం లేదని గుర్తించి, వాటిని పునర్వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజానీకానికి తమదైన శైలిలో సేవ చేయాలని కమిషనర్ జి. వెంకట్ రామ్ రెడ్డి దివిస్ పారిశ్రామిక సంస్థకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల పురపాలక సంఘ టౌన్ ప్లానింగ్ అధికారి కే శివ, దివిస్ కోఆర్డినేటర్ గోపి, వర్క్ ఇన్స్పెక్టర్లు సునీల్, సంతోష్ పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాల ధిక్కరణ... కంటెంప్ట్ కేసు వేస్తా

**అధికారుల తీరుపై కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి ఫైర్**



**బాలానగర్, నవంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** అక్రమ నిర్మాణం పట్ల చర్యలు చేపట్టని అధికారులపై కోర్టు ధిక్కరణ కింద తప్పకుండా కేసు వేయాల్సి వస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి వినాయకనగర్ కాలనీలో అనుమతులకు మించి అక్రమంగా అదనపు అంతస్తులు నిర్మించారు. అక్రమ నిర్మాణం పట్ల చర్యలు తీసుకోవాలని పదే పదే కూకట్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. సర్కిల్ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో అప్పటి కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ను, ప్రస్తుతం అపూర్వ చౌహాన్ కు కూడా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చెయ్యడం జరిగిందని తెలిపారు. అభిలాష అభినవ్ చర్యలు చేపట్టాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో హై కోర్టులో కేసు వేయాల్సి వచ్చిందని అన్నారు. నెల రోజుల్లో అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టి కోర్టుకు తెలపాలని కోర్టు కోరింది. అప్పటికీ అధికారులు ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడంతో కోర్టు ధిక్కరణ కింద కేసు వేయడం జరిగిందని తెలిపారు. సుమారు సంవత్సరం గడుస్తున్నా అక్రమ నిర్మాణం పట్ల చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారని పేర్కొన్నారు. కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి అక్రమ నిర్మాణం పట్ల హైకోర్టు చెప్పిన మాటలను గుర్తు చేయడం జరిగిందని అన్నారు. అపూర్వ చౌహాన్ ఎట్టకేలకు స్పందించి కూల్చివేతలకు పోలీసు బందోబస్తును ఇవ్వాలని బాలానగర్ పోలీసులకు ఒక లేఖ కూడా రాశారు. కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మళ్ళీ ఒక లేఖను మళ్ళీ బాలానగర్ పోలీసులకు బందోబస్తు విషయంలో రాశారు. అక్రమ నిర్మాణం కూల్చివేసేందుకు అధికారుల నిర్లక్ష్య ధోరణి పట్ల అధికారుల మీద హై కోర్టులో కోర్టు ధిక్కరణ కింద కంటెంప్ట్ కేసు వేస్తానని తెలిపారు.

# బాల్యవివాహాలపై అవగాహన సదస్సు

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో బాల్య వివాహాల మీద ( చైల్డ్ మ్యారేజ్) అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ అధికారిణిగా ఏ సి డిపో అధికారిణి అరవింద, అధికారి సురేష్, అంగన్వాడి టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థాయి అధికారులు, గ్రామ పెద్దలు, ఇతరులు పాల్గొన్నారు.



# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

**బాలాజీ నగర్ డివిజన్ లో రూ.20 లక్షలతో నూతన డ్రైనేజీ పనులు**

**నాణ్యత విషయంలో రాజీపడొద్దు**

**కాంట్రాక్టర్లకు సూచించిన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**

**కూకట్ పల్లి, నవంబర్ 22 (క్రైమ్ మిర్రర్):** ప్రజాపాలన ప్రభుత్వంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల బాలాజీనగర్ డివిజన్‌లోని బాలాజీ ఎన్‌క్లేవ్‌లో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి అడుగు పడింది. కాలనీలో నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులకు శనివారం డివిజన్ కార్పొరేటర్ పి.శిరీష, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు తో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల అంచనా వ్యయంతో సుమారు 280 మీటర్ల మేర ఈ పైపులైను పనులను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా వారు పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిలో పనులను పూర్తి చేయాలి.ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎక్కడా రాజీపడకూడదని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. ప్రజాధనం వృధా



కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పనుల కారణంగా స్థానికులకు ఇబ్బంది కలగకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. దశలవారీగా సమస్యల పరిష్కారం డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, నిధులు మంజూరు చేయించి దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇన్నాళ్లుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, ఇప్పుడు కొత్త లైన్ వేస్తుండటంతో ఊరట లభిస్తుందని బాలాజీ ఎన్‌క్లేవ్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వైష్ణవి, వాటర్ వర్క్స్ సిబ్బంది, బాలాజీ ఎన్‌క్లేవ్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయాల పవిత్రతను కాపాడుతూ భక్తులకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తాం

**టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, నవంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజా నరసింహ ఆదేశాల మేరకు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవాలయ దాత విశాల్ సుదామ్ ఆహ్వానం మేరకు బండి రమేశ్, డా. కోట నీలిమా ప్రకాశ్ నగర్, బెగంపేట లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంను సందర్శించారు. దాదాపు 4200 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ దేవాలయం పునర్నిర్మాణం, అభివృద్ధి విషయాలపై సమావేశంలో చర్చలు జరిగాయి. దేవాలయ నిర్మాణాల సరైన అమరిక, కమ్యూనిటీ హాల్, షట్టర్లు నిర్మించడం ద్వారా దేవాలయాన్ని స్వయం సమృద్ధిగా మార్చే మార్గాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. అనంతరం టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేశ్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి సక్రమంగా, పారదర్శకంగా జరిగేలా కృషి చేస్తామని అన్నారు. సరైన ప్రణాళికతో దేవాలయం స్వయం సమృద్ధి సాధించి భక్తులకు మెరుగైన సేవలు అందిస్తుందని, దేవాలయ పవిత్రత కాపాడుతూ



అవసరమైన సదుపాయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. డా. కోట నీలిమా మాట్లాడుతూ పునర్నిర్మాణ పనులు సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను కాపాడుతూ నిర్వహిస్తామని, భక్తుల దీర్ఘకాలిక అభిలాష అయిన మెరుగైన సదుపాయాల కోసం మద్దతు ఇస్తామని అన్నారు. స్వయం సమృద్ధి నమూనా దేవాలయ భవిష్యత్తును బలపరుస్తుంది, భక్తులకు మరింత సేవ చేయడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ సమావేశానికి చంద్రమోహన్, రమేష్, రామాదేవి, నర్సింగ్ రావు, వెంకట్ రావు, పర్వేజ్, అరుణ్, లక్ష్మి, సునీత, దేవాలయానికి చెందిన అనేక మంది భక్తులు హాజరయ్యారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలానికి చెందిన రేగు సిద్దులుకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.1,34,500 చెక్కును మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి శనివారం రేగు మల్లేశంకు అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిని సహదేవ్ గౌడ్, సిలుగూరి సత్తిరెడ్డి, ఎమ్మె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు





- నేరాల నియంత్రణకు కాలని సంక్షేమ సంఘాల సహకరించాలి
- జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం సూచన

**కూకట్ పల్లి, నవంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** సంక్షేమ సంఘాల సభ్యుల సహకారంతో నేరాలను నియంత్రించి నిందితులను శిక్షించగలమని జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం తెలిపారు . కూకట్ పల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ లో గల శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జగద్గిరిగుట్ట సిఐ వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. బస్తీలో చేపట్టే అక్రమ పార్కింగ్ల ద్వారా ఎవరికైనా అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాలంటే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో పాటుగా ప్రమాదాలు చోటు చేసుకునే ఆస్కారం ఉందన్నారు. అంబులెన్స్ ఇతర వాహనాలు సరైన సమయంలో చేరుకోలేక అనారోగ్యంతో బాధపడుతున్న వారు మృతి చెందిన సంఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. అదే విధంగా గంజాయి సేవించే యువతతో నేరాలు జరిగే ఆస్కారం ఉందన్నారు. గంజాయి విక్రయాలు వాడకాలను పూర్తిగా నిషేధించాలంటూ అవగాహన కల్పించారు. బస్తీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను ఇట్టే నియంత్రించగలమన్నారు. బస్తీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కల్పిస్తూ ప్రజలను తికమక పెడుతూ అసత్య ఆరోపణలు చేసే వారిపై ఫిర్యాదు చేస్తే తప్పక చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదు రూపాయలకే 20 లీటర్ల వాటర్ ప్లాంటును సీఐ ప్రారంభించారు. కార్యక్రమంలో బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పి. ధర్మారావు, అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్, కె.వి.రాజు, రాపోలు తిరుపతిరెడ్డి, వనం ఆంజనేయులు, ఎం శ్రీనివాస్, ముత్యం వెంకట్ రెడ్డి, తడకల రాజిరెడ్డి, రామిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, తాటి కిరణ్, హనుమంత రెడ్డి, ప్రకాష్, లక్ష్మమ్మ, మనక్క, సులోచన, శివ, యాదవ రెడ్డి, కనకయ్య, మహిళా నేతలు, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవరకొండ పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే....



**దేవరకొండ టౌన్ నవంబర్ 22 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో నేడు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ పద్మశాలి సంఘం ఆహ్వానం మేరకు ప్రత్యేక అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రముఖ గాంధేయవాది, తెలంగాణ స్వాప్నికుడు స్వర్గీయ శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇటీవల శ్రీశైలం దేవస్థాన బోర్డు మెంబర్‌గా నియమితులైన చిలువేరు కాశీనాథ్ ని ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళన సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేవరకొండ పట్టణంలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలి సమాజం ఐక్యంగా ఉండాలని. ఐక్యత ఉన్న చోట అభివృద్ధి సహజసిద్ధమని ఆయన పేర్కొన్నారు. మార్కండేయ దేవాలయానికి సీసీ రోడ్డు నిర్మాణం, ఆలయ అభివృద్ధి వంటి పనులను గతంలో తానే స్వయంగా ముందుండి చేపట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ, పాతరామలయం అభివృద్ధికి ప్రహరీగోడ, సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశాం, భవిష్యత్తులో కూడా పద్మశాలీల అభ్యర్థనలకు అనుగుణంగా అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పద్మశాలి సంఘం తరుపున భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అర్హత కలిగిన నిరుపేద పద్మశాలి కుటుంబాలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న పద్మశాలి వృద్ధులకు పింఛన్లు అందించడం తమ ప్రజా ప్రభుత్వ బాధ్యత అని హామీ ఇచ్చారు. పట్టణంలో అన్ని సౌకర్యాలతో కూడిన పద్మశాలి కులానికి చెందిన భవన నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇస్తామని, ప్రజల అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వానికి పద్మశాలి సంఘం అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్, పద్మశాలి జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, జాతీయ మహిళా అధ్యక్షులు వనం దుస్వంతల, రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంతక రూప, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి నాగరాజు, కోశాధికారి గాజుల వినయ్, ఇడెం రవి, చేరిపల్లి బాలరాజు, గుర్రం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ స్టార్ హై స్కూల్లో సంగారెడ్డి ఎమ్ ఎన్ ఆర్ కళాశాల ఉచిత డెంటల్ శిబిరం

- శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శనివారం స్థానిక లిటిల్ స్టార్స్ హై స్కూల్ లొ ఎమ్ ఎన్ ఆర్ డెంటల్ కళాశాల సంగారెడ్డి పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత డెంటల్ శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు డెంటల్ కి సంబంధించి అన్ని పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య ఆతిధిగా స్థానిక శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్ హాజరయ్యారు. వారు కూడా దంత పరీక్షలు చేయించుకున్నారు. ముఖ్య అతిథులకు పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానం చేశారు అదే విధంగా డెంటల్ కళాశాల వారికి పాఠశాల యాజమాన్యం సన్మానం చేశారు. ఇంత మంచి కార్యక్రమం కి సహాయ సహకారం అందించిన ఉపాధ్యాయులకు మార్కెట్ చైర్మన్ గోపాల్ రెడ్డి నీ సత్కరించారు. ఈ కార్యక్రమంలొ స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రణీత్ కుమార్ ( చిన్న ), ప్రశాంత్, మహమ్మద్ హుస్సేన్ , రఘు, మరియు నర్సింహా రెడ్డి పాల్గొన్నారు..

# అమరుడైన ఆనంద్ కు.. ఆత్మీయ వీడ్కోలు

- కన్నీటి సంద్రంలో అంబటిపల్లి గ్రామం
- శాశ్వతత్వంలో శాంతితో కూడిన విశ్రాంతి
- నివాళులర్పించిన గ్రామస్తులు, మిత్రులు, శ్రేయోభిలాషులు



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన బాసాని ఆనంద్ ఆకస్మిక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఉన్నత చదువులకై హైదరాబాదులో ఉంటున్న ఆనంద్ శుక్రవారం ఉదయం ఆకస్మిక స్థితితో మృతి చెందడం జరిగింది. శనివారం ఉదయం పార్థివదేహం స్వగ్రామానికి చేరుకుంది. వారి పార్థివదేహానికి గ్రామస్తులు మిత్రులు శ్రేయోభిలాషుల మధ్య అంత్యక్రియలు ఘనంగా జరిగాయి. ఆనంద్ పార్థివ దేహానికి వీడ్కోలు పలకడానికి ప్రజలు వేల సంఖ్యలో చేరుకుని అమరుడికి అంతిమ వీడ్కోలు పలికారు.



# బీసీలపై ఉన్న ప్రేమ ఇదేనా?

**రాష్ట్రస్థాయి పదవులకు బీసీలు పనికిరారా?**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.**



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి పెగడపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల విషయంలో బిజెపి అడ్డుపడుతుందని బీసీల నోటికాడి ముద్ద లాక్కుంటుందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా అర్థరహితంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో మంత్రులుగా ప్రభుత్వ సలహాదారులుగా కార్పొరేషన్ చైర్మన్ గా బీసీలు పనికిరారా అని మర్రిపెల్లి సత్యమ్ ప్రశ్నించారు. ఇటీవల ప్రకటించిన అజారుద్దీన్ కు మంత్రి పదవి పి. సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారులుగా, కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ గా, ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందేనని తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలను మంత్రి పదవి ప్రభుత్వ సలహాదారులుగా పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా ఎందుకు నియమించలేదని అన్నారు. తెలంగాణలో 56% ఉన్న బీసీలకు మోచేతికి బెల్లం రాసి నాకమంటున్నట్టు తెలంగాణ ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా మైనారిటీ వర్గానికి చెందిన అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చినందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కానీ 42% బీసీలకిచ్చిన రిజర్వేషన్లలో 10% ముస్లింలను కలిపినందుకు మైనార్టీ వర్గాని చెందిన వారికి బిసి కోటాలో మంత్రి పదవి ఇచ్చారా అని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో పాలించాలంటే వెలమలు లేకుంటే రెడ్డిలు మాత్రమే అర్హులని బీసీలకు పాలించడం చేతకాదని చేసిన వ్యాఖ్యలే ఇటీవల జరిగిన నియామకాలతో అర్థం అయిందని బీసీలు ఇప్పటికైనా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రను అర్థం చేసుకోవాలని అన్నారు.రాజ్యాంగ బద్ధంగా 50%కి మించి రిజర్వేషన్లు సాధ్యం కావని తెలిసి తూ తూ మంత్రపు హామీలతో తెలంగాణ బీసీలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారని ఇప్పటికైనా బీసీలు కళ్ళు తెరిచి ప్రభుత్వం చేసే మోసాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అంటేనే ముస్లింల పార్టీ అని ఒకవైపు బహిరంగ సభలల్లో చెప్తూ ఉంటే బిజెపి మతతత్వ పార్టీ అని మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని ఎంపీ వంశీకృష్ణ వ్యాఖ్యానించడం సిగ్గుచేటని అన్నారు.ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు గంగుల కొంరెల్లి మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు చింతకింది అనసూయ పెంట నరేందర్ తదితరలు పాల్గొన్నారు.

# ఆర్థికంగా మహిళలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం



**ఎమ్మెల్యే వేముల వీరేశం**

**ఇందిరమ్మ చీరల పంపిణీ, సిఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు అందజేత**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణలో ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీర అందజేస్తాం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.శనివారం నాడు చిట్యాల మండల కేంద్రంలోని బిఆర్ పంక్షన్ హాల్ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ కార్యక్రమం లో ఆయన పాల్గొని మహిళలకు చీరలు అందజేసి మాట్లాడుతూ కొద్దిగా ఆలస్యమైనా తెలంగాణ ఆడబిడ్డలకు మంచి నాణ్యమైన చీరలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని 18 సంవత్సరాలు నిండిన ప్రతీ తెలంగాణ ఆడబిడ్డకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు.మహిళా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని గతపాలనలో,ప్రాజెక్టుల పైనే కాకుండా చీరలపై కూడా దోపిడి చేసి 8లక్షల కోట్ల అప్పుచేసి రాష్టాన్ని దోచుకున్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు, 200 యునిట్ ల వరకు ఫ్రీ కరెంట్, కాకుండా మహిళకు వడ్డీలేని రుణాలు కూడా ఇస్తున్నామని ఆర్థికంగా మహిళలను ప్రోత్సహించడం మన ఇందిరమ్మ ప్రభుత్వ ఉద్దేశమన్నారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 27 మందికి సీఎంఆర్ఎఫ్,40 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేసారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శ్రీనివాస్ రావు,మార్కెట్ చెైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి,చిట్యాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వెలిమినేడు పిఏసిఎస్ చెైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,ఇన్చార్జి ఎమ్మార్వో విజయ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్,కందిమల్ల శిశుపాల్ రెడ్డి, డిపిఎం మోహన్ రెడ్డి,ఏపీఎం శ్రీదేవి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి నమాజీ ఎంసి చైర్మన్ కాటం వెంకటేశం,మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,పిషాటి భీష్మారెడ్డి,అంతటి నరసింహ,మారగోని ఆంజనేయులు గౌడ్,జడల చిన్న మల్లయ్య,ఎద్దులపూరి కృష్ణ,జనగాం రవీందర్ గౌడ్,కోనేటి యాదగిరి,సూర్కంటి సత్తిరెడ్డి,అద్దెల లింగారెడ్డి,కొంపెల్లి వెంకట్ రెడ్డి,బెల్లి సత్తయ్య,ఏర్పుల పరమేష్, యాకారి లింగస్వామి,బొబ్బలి రాంరెడ్డి,గోలి గణేష్, జానయ్య, రామచంద్రం,కొసనం అశోక్,సల్ల రాజు,కళ్ళెం నరసింహ,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరండి..! చేర్పించండి..!!

**టిఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్ పిలుపు**




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 22:** బీసీ రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా ఏర్పడి హారహర్నిశలు బీసీ ల అభ్యుదయం, సబ్బండ వర్గాలలోని పేద ప్రజల కొరకు పనిచేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో పని చేయుటకు ముందుకు రావాలని టిఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్ ప్రజలకు, యువతకు పిలుపునిచ్చారు. రాబోయే 2028 వ సంవత్సరం లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తెలంగాణ లో అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అయితే ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పార్టీలో చేరే వాళ్ళు తమను గాని ఆయా జిల్లా అధ్యక్షులను కలిసి పార్టీలో చేరాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా అధ్యడు అనిల్ 92473 74451, మెదక్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ 95428 54882, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బిక్షపతి 97049 51951 లను సంప్రదించి బీసీ ఉద్యమంలో చేరాలని జ్యోతి పండల్ కోరారు. రాబోయే స్థానిక సంస్థల్లో టీఆర్పీ పార్టీ తన సత్తా చాటనుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# అయ్యప్ప మహా పడిపూజ కరపత్రం ఆవిష్కరణ

**శ్రీశ్రీశ్రీ శంఖారానంద స్వామీజీ ఆశీస్సులతో**

**శ్రీ హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఆహ్వానము**

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం 07 -12-2025 రోజున ఉదయం10 గంటలకు శ్రీశ్రీశ్రీ శంఖారానంద స్వామీజీ ఆశీస్సులతో శ్రీ హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఆహ్వానము. పూజా స్థలం శ్రీరామలింగేశ్వర దేవాలయం ( చౌరస్తా) నిర్వహించబడును.ఈ మహా పడిపూజ సందర్భంగా ఈరోజు రామాలయం వద్ద అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. (అలాగే శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి నూతన దేవాలయ నిర్మాణం గురించి నిధుల సేకరణ కార్యక్రమం కావున దాతలు సహకరించగలరని మనవి) ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామిజి. శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాములు, చిలువేరు జంగయ్య గురుస్వామి, బాలగోని బాలరాజు గురుస్వామి, వెంకన్న గురుస్వామి, తెలంగాణ బిక్షం గురుస్వామి, చిలువేరు బాబు గురుస్వామి, దూసరి శ్రీశైలం గురు స్వామి, బొడ్డుపెల్లి కృష్ణ గురుస్వామి, వీరమల్ల మణికంఠ, గజ%శీ% శ్రవణ్, చింతల సాయి చరణ్, పానకట్ల అనిల్, కొప్పు అరుణ్, టేకుమట్ల నగేష్, నీళ్ల శ్రీశైలం గౌడ్, పల్లె ఆనంద్ గౌడ్, బొమ్మల రఘుగౌడ్, ఉప్పల రాజయ్య, చిలువేరు శీను, చిలువేరు గణేష్, హరి ప్రసాద్ పంతులు, ఇరుకుల్ల సురక్షితం, వీరమల్ల ఓంకార్, రాపోలు బిక్షం, చిలువేరు అంజయ్య, వెంకటేష్, కృష్ణ, బద్దుల మల్లేష్ , ఐలయ్య తదితరులు పాల్గొన్నారు



# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం





**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 22:** రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు, సామాజిక శ్రేయస్సు కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ నందు శనివారం పండుగ వాతావరణం లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో కార్మిక గనులల శాఖ, మెదక్ ఇన్చార్జి మాత్యులు వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. జిల్లాలో 1,27,000 కుటుంబాలకు ఉచిత కరెంటు ఇచ్చామని అన్నారు. లక్ష 26 వేల కుటుంబాలకు 500 గ్యాస్ కనెక్షన్ అందించామని చెప్పారు. 900 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని దానికి 57 వేల కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ అయినట్లు చెప్పారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 100 కోట్ల రూపాయల సబ్సిడీని మహిళల ప్రయాణం ద్వారా ఆర్టీసీ కి అందించామన్నారు. 21 కోట్ల వడ్డీలేని రుణాల అందించామని, రాష్ట్రంలో సమర్థవంతంగా 6 గ్యారంటీ అమలైతున్నాయని తెలిపారు. ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని, కానీ ఇప్పుడు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఏర్పాటై ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుండడంతో ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. మహిళలు వివిధ వృత్తులు, వ్యాపారాలకు సంబంధించి ప్రావీణ్యం పొందేలా మెదక్ త్వరలోనే మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేస్తున్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారికి ఉచిత బస్సు ప్రయాణ అమలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళా సంఘాల సభ్యులందరూ వివిధ సమావేశాలు నిర్వహించుకున్న సందర్భాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చీరలను ధరించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకే కాక తెల్ల రేషన్ కార్డు కలిగి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు కూడ ఈ చీరలను అందజేయడం జరుగుతుందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చెక్కుల కోసం చాలామంది మహిళలు ఎదురు చూస్తున్నారని, ప్రతినెల మంత్రి నియోజకవర్గానికి వచ్చి ఇస్తే ఇంకా సంతోషంగా ఉంటుందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం నానిపోయి నల్లగా మారిందని, నల్లగా మారిన ధాన్యాన్ని కొని డబ్బులు రైతుల ఖాతాలో వెయ్యాలన్నారు. సన్నాలకు బోనస్ ఇవ్వాలని, కొంత మంది రైస్ మిల్లర్లు దొడ్డి ధాన్యం కొంటలేరని, పంట నష్టం జరిగిన చోట ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని సూచించారు. నర్సాపూర్ నియోజకవర్గానికి సాగు జలాల కోసం సింగూరు నీరు అందించాలని, గ్రామాల్లో తండాల్లో ఇటీవల కృష్ణ వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యే మంత్రి కి విన్నవించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తుండడంతో ఆయా గ్రూపులకు బ్యాంకుల ద్వారా లక్షలల్లో వడ్డీ లేని రుణాలు అందిస్తుండడం గర్వకారణం అన్నారు. ఈ రుణాలతో ఆయా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగడం సంతోషకరమన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పగించడంతో అక్కడ కూడా వారు సంపాదించుకునే అవకాశం కలిగిందన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించడం, గ్యాస్ సబ్సిడీ చెల్లిస్తుండడం, ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో జిల్లాలో వీటి నిర్మాణం వేగవంతం చేసినట్లు చెప్పారు. ఒక్క గుడిసెలేని గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మిస్తోందన్నారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ తో కలసి పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరలను, కళ్యాణ లక్ష్మి చెక్కులను, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, ఫ్యాక్స్ చేర్మెన్లు, ఆర్డీవో మైపాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, తహసిల్దారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మిర్యాలగూడ కి చెందిన నకిరేకంటి కౌశిక్ శనివారం తెల్లవారుజామున హైదరాబాదు నుండి మిర్యాలగూడ కు టి యస్ 05 యాప్ కె 9990 నెంబర్ గల బైక్ పై వెళ్తుండగా చిట్యాల మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి 65 పై శ్రీపతి ల్యాబ్ సమీపంలో అతివేగంతో రావడంతో బైక్ అదుపుతప్పి చెట్టుని ఢీకొట్టడంతో బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించడం జరిగింది.మృతుని తల్లి నకిరేకంటి సంతోష్ కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

## నేర నియంత్రణే ప్రధాన లక్ష్యం.



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** నేరాల సంఖ్యను గణనీయంగా జిల్లాలో తగ్గించడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎస్పీ స్నేహ స్నేహ మెహ్రా అన్నారు.శనివారం వికారాబాద్ జిల్లా నూతన ఎస్పీగా స్నేహ మెహ్రా బాధ్యతలను స్వీకరించారు.ముందుగా జిల్లా పోలీసు కార్యాలయంలో సీనియర్ అధికారులు నూతన ఎస్పీకి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని శాంతి భద్రతల పరిస్థితులను,గత చరిత్రను క్షుణ్ణంగా పరిశీలిస్తామని,అందుకు అనుగుణంగానే పోలీసు విధానాలలో (పోలిసింగ్ లో) అవసరమైన మార్పులు తీసుకురావడం జరుగుతుందని చెప్పారు.దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్,డిసిఆర్బి డిఎస్పి జానయ్య,డిటిసి డిఎస్పి శ్రీనివాసులు,తాండూర్ డిఎస్పి ఎన్.యాదయ్య,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,పరిగి డిఎస్పి శ్రీనివాస్,ఏఆర్ డిఎస్పి వీరేష్,జిల్లాలోని ఇన్స్ స్పెక్టర్స్,సర్కిల్ ఇన్స్పెక్టర్ లు,ఆర్ఐ లు,ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించకుండా అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు కలెక్టర్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మార్కెట్ యార్డ్ లో ఉన్న ఎఫ్.పి.ఓ, పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ప్రతిరోజు సరిపడ లారీలు పంపించాలన్నారు. లారీలు పంపించకుండా అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని సంబంధిత కాంట్రాక్టర్ల పై కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.రెండు కేంద్రాలలో ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకొని మార్కెట్ లో ఇంక ఎంత ధాన్యం ఉందని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజ అగ్రికల్చర్ ఏఈఓ లు వచ్చి ధాన్యం గ్రేడ్ చెక్ చేస్తున్నారా లేదా అని ఆరాతీశారు.తేమశాతం వచ్చిన ధాన్యం వెంటనే కాంట వేసి మిల్లులకు తరలించాలన్నారు. అనంతరం మండలంలోని సంగెంలో గల ఐ.కె పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ,కేంద్రంలో ఎంత ధాన్యం ఉంది,ఎంత ధాన్యం కొనుగోలు చేశారని, కొనుగోలు చేసినంత వరకు టాబ్ ఎంట్రీ పూర్తి అయిందా అని అడిగితెలుసుకున్నారు.లారీలు లోడ్ చేయగానే టాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, ట్రక్ షీట్ లు వచ్చే వరకు ఆగితే టాబ్ ఎంట్రీ లేటు అవుతుంది కాబటి ముందుగానే పూర్తి చేయాలన్నారు. కొనుగోలు చేసిన 48 గంటలోనే రైతులకు డబ్బులు జమ అవుతున్నాయన్నారు. లారీలు సరిపడ రాక కొనుగోలులో లేటు అవుతుందని సెంటర్ ఇంచార్జ్ లు చెప్పడంతో సంబంధిత కాంట్రాక్టర్ కి ఫోన్ చేసి సంగెం ఐకేపీ కొనుగోలు కేంద్రలోని రెండు సెంటర్లకు రోజు 6 లారీలుపంపాలన్నారు. లారీలు లేక కాంటా ఆలస్యంఅవుతుందన్నారు.రైతులను ఇబ్బంది పెడితే కాంట్రాక్టర్లపై చర్యలుతీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.అనంతరం సుంకిశాల గ్రామంలోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ,కేంద్రానికి వచ్చి ఎన్ని రోజులు అవుతుంది, పంట ఎన్ని ఎకరాలు వేశారు,సిబ్బంది రోజు వచ్చి తేమశాతం చెక్ చేసి కాంటా వేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి రోజు సరిపడా లారీలు వస్తున్నాయా అని కేంద్రం నిర్వాహకులను అడిగి ఇప్పటివరకు కొనుగోలు చేసీనా ధాన్యం కుప్పలు టాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు.టాబ్ ఎంట్రీ పేడింగ్ లో ఉంటే బిల్లులు ఆలస్యం అవుతాయి కాబట్టి ఎప్పటికప్పుడు ఎంట్రీలు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,కేంద్రం నిర్వాహకులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.